RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

తెలుగు దిన పత్రిక

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 309 | ఆదివారం 26 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : బత్తు లక్ష్మీనారాయణ, | పేజీలు : 6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,



## 'యూజ్ అండ్ కిల్' విధానమే జగన్ రాజకీయం

పెద్ద దస్తగిరి హత్య జగన్ కనుసన్నల్లోనే జరిగిందని ఆరోపణ

అధికారం కోల్పోయినా వైసీపీ నేతల ఆగడాలు తగ్గలేదని విమర్శ

వివేకా హత్య తరహాలోనే దస్తగిరి కేసులోనూ ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారని వ్యాఖ్య

వైసీపీ నేతల భూకబ్జాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

2

## జూన్ నాటికి అనకాపల్లి వరకు పోలవరం జలాలు:

- నిమ్మల రామానాయుడు

- ఉత్తరాంధ్ర నీటి సమస్యలు తీర్చడంలో గోదావరి జలాలు అత్యంత కీలకమన్న నిమ్మల

-జూన్ నాటికి అనకాపల్లి వరకు గోదావరి జల్లాలు తరలించాలని సీఎం ఆదేశించారని వెల్లడి

-పనుల్లో జాప్యాన్ని సహించేది లేదని ఏజెన్సీలకు వార్నింగ్

2



## ఏపీలోని పలు జిల్లాల్లో పెట్రోల్, డీజిల్ కొరత..

## రంగంలోకి దిగిన చంద్రబాబు!

ఉమ్మడి గోదావరి, కర్నూలు, నంద్యాల వంటి జిల్లాల్లో పెట్రోల్ కొరత

ఇబ్బంది పడుతున్న వాహనదారులు, రైతులు

సమస్యను వెంటనే పరిష్కరించాలని సీఎస్, పౌర సరఫరా అధికారులకు సీఎం ఆదేశం

పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ తో మాట్లాడిన సీఎం

ఆయిల్ కంపెనీలు, పెట్రోల్ బంకుల యజమానులతో మాట్లాడాలని అధికారులకు సూచన

రాష్ట్రంలోని ఉమ్మడి గోదావరి, కర్నూలు, నంద్యాల వంటి జిల్లాల్లో పెట్రోల్ బంకులు ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయి. 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తుండటంతో వాహనదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు సీఎం చంద్రబాబు అధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించి, కీలక ఆదేశాలు జారీ చేశారు.వరి కోతల



2

సమయంలో డీజిల్ దొరక్కపోవడంతో యంత్రాలు పొలాల్లోనే నిలిచిపోయాయి.

## ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ పర్యటన ఖరారు

-మే 9న తెలంగాణకు రానున్న ప్రధాని మోదీ

-పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న మోదీ

-పరేడ్ మైదానంలో భారీ బహిరంగ సభ



2


## ముంబైలో చంద్రబాబుకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు

-ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని ప్రదానం చేసిన ఎకనమిక్ టైమ్స్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్ఠాత్మక పురస్కారం అందుకున్నారు. ప్రముఖ మీడియా సంస్థ ఎకనమిక్ టైమ్స్ ముంబైలో నిర్వహించిన ఎక్స్‌లెన్స్ అవార్డుల కార్యక్రమంలో ఆయనకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును ప్రదానం చేశారు. పాలనా సంస్కరణలకు చేసిన కృషికి గుర్తింపుగా ఆయన ఈ గౌరవాన్ని పొందారు.అవార్డు స్వీకరించిన అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ, టెక్నాలజీని అందిపుచ్చుకుని అభివృద్ధిలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. "పేదరిక నిర్మూలన కోసం మేం తీసుకొచ్చిన పీ4 పథకం ఒక గేమ్ ఛేంజర్. ఈ పథకం ద్వారా లక్ష మంది మార్గదర్శకులు, 10 లక్షల మందిని దత్తత తీసుకున్నారు. సమాజంలో లింగ సమానత్వం, మహిళా సాధికారత కూడా ఎంతో ముఖ్యం"



అని ఆయన వివరించారు.తాను సంస్కరణలకు ముందు, ఆ తర్వాత దేశ పరిస్థితిని క్షుణ్ణంగా అధ్యయనం చేశానని చంద్రబాబు తెలిపారు. "సంస్కరణలకు అనుగుణంగానే విజన్ 2020ని అమలు చేశాం. ఇప్పుడు హైదరాబాద్‌లో కనిపిస్తున్న అభివృద్ధి ఫలాలు దాని ఫలితమే. సాంకేతికతను ఉపయోగించుకుని అభివృద్ధి దిశగా ప్రయాణించాలి" అని ఆయన పేర్కొన్నారు.



## కేసీఆర్ ఇప్పుడు మన మనిషి కాదు.. : మర మనిషి

-టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సేన) పార్టీని ప్రకటించిన కవిత

-తెలంగాణ ఆత్మను బీఆర్ఎస్ కోల్పోయిందని ఎద్దేవా

- తెలంగాణ ఆత్మను కాపాడేందుకే కొత్త పార్టీ అని వెల్లడి

తెలంగాణ రాజకీయ యవనికపై ఒక భారీ విస్ఫోటనం సంభవించింది. బీఆర్ఎస్ పార్టీకి కొంత కాలం క్రితం రాజీనామా చేసిన కల్వకుంట్ల కవిత, తెలంగాణ రాజకీయాల్లో తన ప్రయాణాన్ని అధికారికంగా ప్రారంభించారు. తన తండ్రి కేసీఆర్ పైనే తిరుగుబాటు జెండా ఎగురవేసి సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్ వేదికగా జనసముద్రం సాక్షిగా ఆమె తన కొత్త పార్టీ 'తెలంగాణ రాష్ట్ర సేన' (౧=నా) పేరును ప్రకటించి, రాజకీయ వర్గాలను ఆశ్చర్యంలో ముంచెత్తారు. ఈ బహిరంగ సభలో బీఆర్ఎస్ ను కవిత పూర్తిగా టార్గెట్ చేశారు. కేసీఆర్ నేతృత్వంలోని ఉద్యమ రథం దారితప్పిందని, సామాజిక తెలంగాణ రథచక్రం ఎక్కడో విరిగి ముక్కలైందని ఆమె ఆరోపించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చి 12 ఏళ్లయినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తన తండ్రి కేసీఆర్ ను ఉద్దేశించి కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు.. "కేసీఆర్ గారు ఇప్పుడు మన మనిషి కాదు.. ఆయనో మరమనిషి. ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆయన బయటకు రారు. తెలంగాణ ఆత్మను బీఆర్ఎస్ పూర్తిగా కోల్పోయింది" అని కవిత అన్నారు. ప్రజలకు ఏ చిన్ని కష్టం వచ్చినా ఆనాటి కేసీఆర్ బయటకు వచ్చేవారని... ఈనాటి కేసీఆర్ ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గతంలో చేనేత కార్మికులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్న సమయంలో వారి కోసం కేసీఆర్ జోలె పట్టిన సందర్భాన్ని కవిత ఈ సందర్భంగా గుర్తు చేశారు.కేసీఆర్ లో మార్పు వస్తుందేమోనని తాను చాలా కాలంగా ఎదురు చూశానని... ఆయనలో మార్పు రాకపోగా, తననే పార్టీ నుంచి సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఆత్మను కాపాడేందుకే తాను కొత్త పార్టీ పెట్టానని చెప్పారు.

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు అంగీకరించాం

-: మంత్రి పొన్నం ప్రభాకర్

-రెండు రోజుల సమ్మెలోనే పలుమార్లు కార్మికులతో చర్చలు జరిపామని వెల్లడి

-కార్మిక సంఘాల ఎన్నికలు, 11 శాతం పీఆర్సీ ప్రకటనకు అంగీకరించినట్లు వెల్లడి





## ఎన్ని పార్టీలు పుట్టుకువచ్చినా బీజేపీకి ఇబ్బంది లేదు..

-తెలంగాణలో బీజేపీకి మంచి వాతావరణం ఉందని వ్యాఖ్య -తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూతురు కవిత తన కొత్త పార్టీని ప్రకటించడంపై తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. రాష్ట్రంలో ఎన్ని పార్టీలు ఉన్నా, కొత్త పార్టీలు పుట్టుకువచ్చినా బీజేపీకి వచ్చిన ఇబ్బంది ఏమీ లేదని అన్నారు. తెలంగాణలో బీజేపీకి మంచి వాతావరణం ఉందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పన్నెండేళ్లుగా అవినీతిరహిత పాలనను అందిస్తున్నారని తెలిపారు.తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చాలామంది పార్టీలు పెడుతున్నారని, ఇప్పుడే ఒకరు పార్టీని ప్రకటించారని తెలిపారు. కేఏ పాల్ కూడా పార్టీ పెట్టారని ఎద్దేవా చేశారు. గతంలో టీఆర్ఎస్, ఇప్పుడు బీఆర్ఎస్ అయిందని, ఇప్పుడు వారి బిడ్డ పెట్టే పార్టీ కూడా టీఆర్ఎస్ అని చురక అంటించారు. దేశంలో అవినీతిరహిత పాలన ఇస్తోంది బీజేపీ మాత్రమే అన్నారు.

# 'యూజ్ అండ్ కిల్' విధానమే జగన్ రాజకీయమం

'యూజ్ అండ్ కిల్'... ఇదే వైసీపీ అధినేత జగన్ పొలిటికల్ ముఖచిత్రం అని, అధికారం కోల్పోయి రెండేళ్లు గడుస్తున్నా ఆ పార్టీ పద్ధతి మార్చుకోలేదని రాష్ట్ర రవాణశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నేడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా వైసీపీ నేతలు ఇప్పటికీ కమాండ్ కంట్రోల్ నడుపుతూ రాష్ట్రంలో అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.కడపలో ఇటీవల జరిగిన పెద్ద దస్తగిరి హత్య వెనుక జగన్ ఉన్నారని, ఆయన కనుసన్నల్లోనే ఈ ఘాతుకం జరిగిందని మంత్రి సంచలన ఆరోపణలు చేశారు. జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డికి అత్యంత ముఖ్య అనుచరుడైన దస్తగిరిని, భూ లావాదేవీల గొడవల్లో భాగంగా వైసీపీ ముఠాలే హతమార్చాయని పేర్కొన్నారు. హత్య తర్వాత దస్తగిరి ఇంట్లో పోలీసులు జరిపిన తనిఖీల్లో వందల కోట్ల విలువైన ఆస్తుల డాక్యుమెంట్లు లభించాయని, వాటిలో రవీంద్రనాథ్ రెడ్డి, ఆయన భార్య, కుమారుడి పేర్లు ఉండటమే వైసీపీ ముఠాల భూదాహానికి నిదర్శనమని వివరించారు.రాష్ట్రంలో ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా 'దండయాత్ర' చేసే జగన్, తన సొంత జిల్లాలో, తన ముఖ్య అనుచరుడు హత్యకు గురైతే కనీసం పరామర్శించేందుకు ఎందుకు వెళ్లలేదని మంత్రి రాంప్రసాద్ రెడ్డి నిలదీశారు. ఇది ఆయన రెండు నాల్కల ధోరణికి నిదర్శనమన్నారు. గతంలో బాబాయి వివేకానంద రెడ్డిని దారుణంగా హత్య చేసి, ఆ నిందను నాటి ముఖ్యమంత్రి చంద్రబాబుపై నెట్టి 'నారాసుర రక్త చరిత్ర' అంటూ విష ప్రచారం చేసినట్టే.. ఇప్పుడు దస్తగిరి హత్యను కూడా కూటమి ప్రభుత్వంపైకి నెట్టేందుకు కుట్ర పన్నుతున్నారని దుయ్యబట్టారు.డ్రైవర్‌ను హత్య చేసి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబు వంటి నేరస్థులను ప్రోత్సహించడం జగన్ నైజమని మంత్రి విమర్శించారు. వైసీపీకి నిజంగా చిత్తశుద్ధి, నైతికత ఉంటే తక్షణమే అనంతబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వైసీపీ నేతలు అక్రమంగా సంపాదించి, భూకబ్జాలు చేసి కట్టుకున్న ప్యాలెస్‌లు, వారి దౌర్జన్యాలపై తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. భూములు, ఆస్తులు కోల్పోయిన బాధితులందరికీ న్యాయం చేసి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. రాయలసీమలో నేర సామ్రాజ్యాలు స్థాపించడం జగన్‌కే చెల్లిందని, అందుకే అక్కడి ప్రజలు వైసీపీని భూస్థాపితం చేశారని అన్నారు. వైసీపీ అరాచక రాజకీయాలను, కుట్రలను రాష్ట్ర ప్రజలు ఇకపై నమ్మే పరిస్థితి లేదని మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు అంగీకరించాం

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం సహా పలు డిమాండ్లకు తమ ప్రభుత్వం అంగీకరించిందని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు , అధికార ప్రతినిధులతో ఆయన వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రెండు రోజుల సమ్మెలోనే పలుమార్లు కార్మికులతో చర్చలు జరిపినట్లు తెలిపారు.వారి చిరకాల స్వప్నమైన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, కార్మిక సంఘాల ఎన్నికలు, 11 శాతం పీఆర్సీ ప్రకటన పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. ప్రభుత్వం డిమాండ్లకు అంగీకరించడంతో కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై మంత్రుల బృందం సుమారు 15 గంటలు చర్చించి వారి సమస్యలను పరిష్కరించి, సమ్మెను విరమింపజేశారని అన్నారు.

ఆర్టీసీ కార్మికుల అంశాలపై ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కేడర్ సంబరాలు నిర్వహించాలని సూచించారు. ఆర్టీసీ కార్మికుల ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించిందని అన్నారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల ఎన్నికల నిర్వహణ, ఉద్యోగులకు 11 శాతం పీఆర్సీ ప్రకటనతో పాటు మిగిలిన సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గతంలో కార్మికులు 55 రోజుల పాటు సమ్మె చేస్తే గత ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. ఆ రోజు సమ్మె సమయంలో 30 మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వానికి శత్రుత్వం ఉండదని, వారు కూడా కుటుంబ సభ్యులే అన్నారు. ఆత్మహత్య చేసుకున్న డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమ్మె సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ వ్యవహరించిన తీరు సరికాదని అన్నారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ శవరాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.ఎన్నికల సమయంలో మనం ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉద్యోగ నియామకాలు, కారుణ్య నియామకాలు, సర్వీసు నుంచి తొలగించిన వారిని ఉద్యోగాల్లోకి తీసుకోవడం జరిగిందని అన్నారు. రోజుకు 65 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీలో ప్రయాణం చేస్తున్నారని తెలిపారు.

# సిద్దిపేట క్యాంపు ఆఫీస్ లో కాంగ్రెస్ సన్నాహక సమావేశం

## -పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నీలం



పటాన్చెరు

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించి, జిల్లాలోని అన్ని జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో జయకేతనం ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు.

శనివారం సిద్దిపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని, ఎన్నికల వ్యూహంపై దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఆరు గ్యారంటీల అమలు తీరును క్షేత్రస్థాయిలోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. గత పదేళ్ల పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగిస్తూ, నేడు ఇందిరమ్మ రాజ్యం పేదవాడి ఇంటికి సంక్షేమం అభివృద్ధి జరిగేట్లుగా పాలన కొనసాగిస్తున్నామన్నారు. రుణమాఫీ మొదలుకొని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి వంటి పథకాలు ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకాన్ని పెంచాయని ఇదే ఉత్సాహంతో ఎన్నికల బరిలోకి దిగాలని ఆయన స్పష్టం చేశారు.

ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న సిద్దిపేటలో మళ్ళీ పార్టీ జెండాను రెపరెపలాడించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని ఆయన గుర్తు చేశారు. కార్యకర్తలే పార్టీకి అసలైన పట్టుకొమ్మలని, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తున్న ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల్లో గెలుపు ద్వారానే గ్రామీణ స్థాయి వరకు అభివృద్ధిని మరింత వేగవంతం చేయవచ్చని, అందుకే ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో గ్రూపు విభేదాలకు తావు లేకుండా, అందరూ ఒకే తాటిపై నడవాలని నీలం మధు పిలుపునిచ్చారు. అభ్యర్థుల ఎంపికలో కష్టపడి పనిచేసే వారికే ప్రాధాన్యత ఉంటుందని, పార్టీ నిర్ణయానికి కట్టుబడి పని చేసేలా సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగరాలని, మెదక్ పార్లమెంట్ పరిధిలో క్లీన్ స్వీప్ చేయడమే మన లక్ష్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు, అనంతరం సిద్ధిపేట టౌన్ లోని శ్రీ పెద్దమ్మ దేవాలయంలో జరిగిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపించి దర్శించుకోవడం జరిగింది, అలాగే స్థానిక కాంగ్రెస్ నాయకులు చెంది శ్రీనివాస్ మరియు ఇబ్రహీం షా గారి నివాసాలలో తేనేటి విందులో పాల్గొన్నాను.. ఈ కార్యక్రమాలలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు భూధం లక్ష్మీ, మండల అధ్యక్షులు బిక్షపతి, బ్రహ్మ రామచందర్, కౌన్సిలర్స్ ఎల్లమ్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు నారాయణ, కలియుద్దీన్, దాస్ అంజన్న, మార్క్ సతీష్ గౌడ్, పెద్దన ఆలయ గౌరవ అధ్యక్షులు చింతమడక రాజయ్య, గుడి చైర్మన్ నాయిని శేఖర్, నిర్వాహకులు గడిల శ్రీనివాస్, సత్య నారాయణ, గుర్రాల శ్రీహరి, చాంది శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎన్ ఎం ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## జూన్ నాటికి అనకాపల్లి వరకు

# పోలవరం జలాలు:

ఉత్తరాంధ్ర జిల్లాల సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలను తీర్చడంలో గోదావరి జలాలు అత్యంత కీలకమని, ఈ నీటిని తరలించేందుకు పోలవరం ఎడమ కాలువే ప్రధాన ఆధారమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. జూన్ నాటికి మొదటి దశ పనులను పూర్తి చేసి, అనకాపల్లి వరకు గోదావరి జలాలను తరలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు.

కాకినాడ జిల్లా అన్నవరంలో పంపా ఆక్విడక్ట్ వద్ద పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులను మంత్రి ఈరోజు స్వయంగా పరిశీలించారు. ఆరెంపూడి, గవరయ్య కోనేరు గ్రామాల సమీపంలో నేషనల్ హైవే క్రాసింగ్ వద్ద జరుగుతున్న వంతెనల నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఆయన, అనంతరం తుని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పనుల్లో జాప్యాన్ని ఏమాత్రం సహించేది లేదని ఏజెన్సీలను హెచ్చరించారు. ముఖ్యంగా హైవే క్రాసింగ్ వద్ద వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనకాపల్లి కేంద్రంగా వస్తున్న భారీ పరిశ్రమలకు నీటి ఎద్దడి లేకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పోలవరం ఎడమ కాలువ కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని మంత్రి ఆరోపించారు.

జగన్ ప్రభుత్వం ఉత్తరాంధ్ర ప్రజలపై కక్ష గట్టి పనులను ప్రీ-క్లోజర్ చేసిందని, కాలువ సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కుల నుంచి 8,122 క్యూసెక్కులకు తగ్గించి ప్రాంతీయ ప్రయోజనాలకు గండికొట్టారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు మొదటి ప్రాధాన్యతగా పోలవరం ప్రాజెక్టును, రెండో ప్రాధాన్యతగా ఈ ఎడమ కాలువను సందర్శించారని గుర్తుచేశారు.

ప్రస్తుతం రూ.1,460 కోట్లు ఖర్చు చేసి పనులను పరుగులు పెట్టిస్తున్నామని, ఇప్పటివరకు 76 శాతం పనులు పూర్తయ్యాయని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా తుని వరకు ఉన్న 110 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు నిండటం వల్ల 28,557 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. పిఠాపురం అప్ టేక్ స్లూయిస్ నిర్మాణం పూర్తయితే మరో 67,674 ఎకరాల ఏలేరు ఆయకట్టుకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. మార్గమధ్యంలో ఉన్న 143 గ్రామాలకు చెందిన 5.23 లక్షల మందికి శాశ్వతంగా తాగునీటి సమస్య తీరుతుందన్నారు. అలాగే పాయకారావుపేట ఎగువన ఉన్న 98 ట్యాంకులు నిండటం ద్వారా 48,368 ఎకరాలకు నీరందుతుందని పేర్కొన్నారు. కుమ్మరిలోవ నిర్వాసితులకు రూ.30.38 కోట్ల పరిహారాన్ని అందించినట్లు వెల్లడించిన మంత్రి, ఉత్తరాంధ్రను సస్యశ్యామలం చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని పునరుద్ఘాటించారు

## ఏపీలోని పలు జిల్లాల్లో పెట్రోల్, డీజిల్ కొరత..

# రంగంలోకి దిగిన చంద్రబాబు!

అటు ఆక్వా రైతులు కూడా ఏరియేటర్ల నిర్వహణకు డీజిల్ లేక తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిణామాల వల్ల అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరగడంతో ఆయిల్ కంపెనీలు సరఫరాను నియంత్రించాయి. దీనికి తోడు కంపెనీలు క్రెడిట్ ఆప్షన్‌ను రద్దు చేయడం, పాత బకాయిలు ఉన్న బంకులకు స్టాక్ నిలిపివేయడం ఈ సంక్షోభానికి ప్రధాన కారణాలుగా తెలుస్తోంది.పెట్రోల్, డీజిల్ సమస్య తీవ్రతరం అవుతుండటంతో, సీఎం చంద్రబాబు రంగంలోకి దిగారు. సమస్యను తక్షణం పరిష్కరించాలని సీఎస్, పౌరసరఫరాల అధికారులను సీఎం ఆదేశించారు. పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ తో కూడా మాట్లాడారు. స్టాకు లేని బంకుల వివరాలను వెంటనే అందించాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ కంపెనీలు, పెట్రోల్ బంకుల యజమానులతో మాట్లాడాలని సూచించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలని, వినియోగదారులు ఇబ్బంది పడకుండా చూసుకోవాలని చెప్పారు. మరోవైపు, పెట్రోల్ స్టాక్ సమస్య ఉంటే వెంటనే ఆ బంక్ వారు 1967 టోల్ ఫ్రీ నంబరుకు కాల్ చేయాలని కమిషనర్ సూచించారు.

# ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ పర్యటన ఖరారు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వచ్చే నెలలో తెలంగాణలో పర్యటించనున్నారు. మే 9వ తేదీన ఆయన రాష్ట్రానికి రానున్నారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర పర్యటన ఖరారైంది. పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు. హైదరాబాద్ నగరంలోని పరేడ్ మైదానంలో భారీ బహిరంగ సభకు బీజేపీ ఏర్పాట్లు చేస్తోంది. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రి అయ్యాక తెలంగాణకు రావడం ఇదే మొదటిసారి.ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ఆయన తెలంగాణకు వస్తారు. తెలంగాణ పర్యటనలో భాగంగా ఎంఎంటీఎస్ ఫేజ్-2ను ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు. బీబీనగర్ ఎయిమ్స్ హాస్పిటల్‌ను జాతికి అంకితం చేసే అవకాశముంది. రాష్ట్రంలో పలు జాతీయ రహదారులకు శంకుస్థాపన చేసే అవకాశముంది. కాగా, మల్లారెడ్డి యూనివర్సిటీలో నిర్వహించే కార్యక్రమానికి ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి హాజరవుతారా లేదా తెలియాల్సి ఉంది.

# చామగెడ్డ ముర్ల వారి వివాహ వేడుకలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు

గూడెం కొత్తవీది



గూడెం కొత్తవీధి మండలంలోని చామగడ్డ లో ముర్ల వారి వివాహ వేడుక ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, తెలుగు యువత మండల కార్యదర్శి ముర్ల కోటేశ్వరరావు సోదరి వివాహ రిసెప్షన్ శనివారం చామగడ్డ గ్రామంలో నిర్వహించారు. ఈ వేడుకకు తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు హాజరై వధువు ని ఆశీర్వదించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం వివి ప్రసాద్, గిరి జన జాగృతి వేదిక అధ్యక్షులు ముర్ల వెంకటరమణ, దేవరపల్లి సర్పంచ్ బుజ్జిబాబు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు, మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్, మండల నాయకులు కొర్ర బలరాం, రాజా భూపతి, మొట్టడం రామకృష్ణ, జనసేన మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
ఆదివారం 26 ఏప్రిల్ 2026

# పచ్చదనం ద్వారానే పర్యావరణ పరిరక్షణ సాధ్యము

### -ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని....

### -పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్ కుమార్ గారు పిలుపునిచ్చారు....

పత్తికొండ
పత్తికొండ:పత్తికొండ పట్టణంలోని కర్నూల్ రోడ్ సుస్వాగతం బోర్డు వద్ద రహదారి ఇరువైపులా మొక్కలు నాటి పచ్చదనానికి శ్రీకారం చుట్టారు.
అనంతరం పట్టణంలో పలు సీసీ రహదారులను ఎమ్మెల్యే గారు ప్రారంభించారు. కర్నూల్ రోడ్ సుస్వాగతం బోర్డు పక్కన రూ.65 లక్షలు, రాందాస్ నగర్‌లో రూ.70 లక్షలు, కటికే వీధి నుండి బ్యాంకు వరకు రూ.43 లక్షలు, ఆంజనేయ నగర్‌లో పీలస్ పీర్ల స్వామి గుడి పక్కన రూ.16 లక్షలు, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రూ.12 లక్షలతో నిర్మించిన రహదారులను ప్రారంభించారు.
మొత్తం:రూ.2 కోట్లు 6 లక్షలు 2,06,00,000
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీబీజేపీజనసేన కూటమి ప్రభుత్వం గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు.



కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.
గత వైసీపీ పాలనలో రహదారులు అధ్వానంగా మారగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కోట్లాది రూపాయలతో సీసీ రహదారుల నిర్మాణాన్ని చేపట్టామని తెలిపారు. పత్తికొండ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో 100% సీసీ రహదారులు నిర్మించడమే లక్ష్యమని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో సాంబశివరెడ్డి. వెంకటపతి. బత్తిన లోకనాథ్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసులు. బొట్టు శంకర్ కర్ణం నరేష్. కూటమి నాయకులు,అధికారులు,
కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో అవకతవకలు అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువు

### భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కరణం నరేష్....

పత్తికొండ
పత్తికొండ:పత్తికొండ మండలంలోని అంగన్వాడి కేంద్రాలలో తీవ్రమైన అవకతవకలు జరుగుతున్నాయని, వాటిపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లేకపోవడం ఆందోళనకరమని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కరణం నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు.
శనివారం పార్టీ కార్యాలయంలో బిజెపి అధికార ప్రతినిధి బ్రహ్మయ్య అధ్యక్షతన ముఖ్య నాయకులు సమావేశంలో పాత్రికేయులకు విడుదల చేసిన ప్రకటనలో కరణం నరేష్ మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఉన్న పత్తికొండ పట్టణంలోనే అంగన్వాడి కేంద్రాలు సమయానికి తెరుచుకోవడం లేదని, చాలాసార్లు సెంటర్లు మూసివేసి ఉండటం, ఒకవేళ తెరిచినా టీచర్లు లేకపోవడం, కేవలం ఆయాలు మాత్రమే ఉండి సెంటర్లను నడపడం జరుగుతుందని వాపోయారు.
కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి కోసం, చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తున్నప్పటికీ, స్థానిక స్థాయిలో అవి దుర్వినియోగం అవుతున్నాయని ఆయన ఆరోపించారు.
అంగన్వాడి కేంద్రాలు నిర్దిష్ట సమయపాలన పాటించడం లేదు,టీచర్లు హాజరు కాకపోవడం, బాధ్యతలను ఆయాలకు అప్పగించడం,
గర్భిణీలు, బాలింతలకు ఇవ్వాల్సిన పౌష్టికాహారం సరైన విధంగా పంపిణీ కాకపోవడం,
కొన్ని కేంద్రాలు కేవలం సరుకుల పంపిణీ సమయంలో మాత్రమే తెరుచుకోవడం,
పిల్లల హాజరు తక్కువగా ఉండటం, విద్యా కార్యక్రమాలు జరగకపోవడం,పౌష్టికాహార సరఫరాలో నాణ్యత లోపాలు, కొంతమంది లబ్ధిదారులకు సరైన మోతాదులో అందకపోవడంఈ విషయాలపై ప్రజల నుంచి నిరంతరం ఫిర్యాదులు మా దృష్టికి వస్తున్నాయని తెలిపారు. అయినప్పటికీ సూపర్వైజర్లు, సిడిపిఓలు సరైన పర్యవేక్షణ చేయకపోవడం వల్లనే పరిస్థితి మరింత దారుణంగా మారిందన్నారు.
అందువల్ల వెంటనే పై అధికారులు స్పందించి అంగన్వాడి కేంద్రాల్లో క్రమశిక్షణ తీసుకురావాలని, సమయపాలన కచ్చితంగా అమలు చేయించాలని, బాధ్యతలలో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై శాఖా



పరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్ చేస్తోందని అన్నారు.
లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి మరియు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గారికి అధికారికంగా ఫిర్యాదు అందజేసి, అవసరమైతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కరణం నరేష్ హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ పూనా మల్లికార్జున, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండి మల్లికార్జున, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి మాలేఖర్ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థం కూతురు అల్లుడుసేవాకార్యక్రమాలు

### -అనాథలకు దుప్పట్లు, దుస్తులు,గొడుగులు అందజేత

ఎమ్మిగనూరు, ఏప్రిల్ 25
ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన ఉప్పర నాగరాజు జ్ఞాపకార్థం ఆయన కుమార్తె తేజస్విని ,అల్లుడు నవీన్ లు సేవా కార్యక్రమాలు చేశారు.శనివారం ఎమ్మిగనూరు పట్టణంలో తేజస్విని తో పాటు ఆమె భర్త నవీన్ లు ఇద్దరు పిల్లలు తో కలిసి ప్రత్యేక ఆటో లో దుప్పట్లు,దుస్తులు,గొడుగులు వేసుకొని పట్టణంలో ప్రధాన వీధులలో తిరుగుతూ ఆర్టీసీ బస్టాండ్,మిలటరీ కాలని, ఎంజీ పెట్రోల్ బంక్ సర్కిల్,సోమప్ప సర్కిల్,సోమప్పనగర్,వ్యవసాయ మార్కెట్ కమిటీసర్కిల్,శివసర్కిల్,గోనెగండ్ల రోడ్డు,అన్నమయ్య సర్కిల్ లలో రోడ్ల పై అనాథలు గా ఉంటున్న వారికి దుప్పట్లు,దుస్తులు,గొడుగులు ఇచ్చారు.అనాథలకు అవసరమైన వస్తువులను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు .అలాగే తన తండ్రి పై ఉన్న ప్రేమ అభిమానాన్నిచాటుకుంది.ఇందుకు తేజస్విని భర్త కూడా మంచి మనసు తో భార్య కు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. దుస్తులు పంపిణీ చేసే క్రమంలో తండ్రి ను తలుచుకొని కూతురు తేజస్విని కన్నీరు పెట్టుకుంది.నన్ను మా నాన్న ఎంతో ప్రేమ గా పెంచి పెద్ద చేసి ఉన్నత చదువులు చదివించారని అలాంటి మా నాన్న ఇటీవల మరణించడం తట్టుకోలేకపోతున్నాను.మా నాన్న జ్ఞాపకార్థం అనాథలకు సేవలు చేయాలనే సంకల్పం తో గత కొన్ని రోజులుగా ఎమ్మిగనూరు లో సేవ



కార్యక్రమాలు చేస్తున్నట్లు తేజస్విని , అల్లుడు నవీన్ అన్నారు.

# ఎమ్మెల్యే కే.ఈ శ్యామ్ కుమార్‌ను కలిసిన టిడిపి నేత రాజేంద్ర గౌడ్

తుగ్గలి
తుగ్గలి: పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యామ్ కుమార్‌ను శనివారం టిడిపి నేత చెన్నంపల్లి రాజేంద్ర గౌడ్, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై వారు చర్చించారు. చెన్నంపల్లి గ్రామంలో ఉండే
పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా రోడ్లు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సమస్యలపై వివరించారు.ఎమ్మెల్యే కే.ఈ శ్యామ్ కుమార్ స్పందిస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో స్థానిక టిడిపి నాయకులు దివాకర్ చౌదరి ,రామాంజనేయులు గౌడు, అక్బర్ ,ఉరుకుంద గౌడు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# మున్సిపల్.కార్యాలయంలోపోలీస్అధికారులతో .మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం ఎమ్మెల్యే డా.బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

ఎమ్మిగనూర్ ఏప్రిల్ 25
ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి పోలీస్ శాఖ, ఆర్ & బి శాఖ, మున్సిపల్ కమిషనర్ మరియు టీపీఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ మరియు నిబంధనల అమలుపై సమీక్షిస్తూ, పట్టణంలోని ప్రధాన కూడళ్లు మరియు రద్దీ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిర్వహణను బలోపేతం చేయాలని సూచించారు. అలాగే ఓం శాంతి సర్కిల్, వ్యవసాయ మార్కెట్ యార్డు, పద్మశ్రీ మచాని సోమప్ప సర్కిల్, శివ సర్కిల్ మరియు కర్నూలు బైపాస్ రోడ్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలనిఆదేశించారు.సాధ్యమైన చోట్ల వన్‌వే ట్రాఫిక్ అమలు చేయడం, కొత్త కాలువలు, రోడ్ల విస్తరణ, కొత్త రోడ్ల నిర్మాణం మరియు పారిశుధ్యసదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు. హైవేల్లో ప్రమాదాలనునివారించేందుకు ట్రాఫిక్ భద్రతా సూచికలు, రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేసి వాటిని సమర్థంగా నిర్వహించాలనితెలిపారు. అలాగే ముగతి నుండి నాగలదిన్నె వరకు బీటీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలోఎమ్మిగనూరు పట్టణ, గ్రామీణ మరియు గోనేగండ్ల సీఐలు, ఎస్ఐలు, హైవే అథారిటీ డీఈ, ఆర్ బి డీఈ, ఈఈ, మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ బడి.....సౌకర్యాల ఒడి....

రేపల్లె
పిల్లలందరూ చదువుకోవాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల సంఖ్య పెంచేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది ఆ దిశగా ప్రభుత్వం పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది ఇంటింటికి వెళ్లి బడికి రాని పాఠశాలలో చారని విద్యార్థులను గుర్తిస్తున్నారు ప్రభుత్వ బడిలో విద్యార్థులకు కల్పిస్తున్న ఉచిత పథకాలు వసతులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలంటూ అధికారులు ఆదేశాల మేరకు. ప్రచారం చేస్తున్నారు నియోజకవర్గంలో బడి పిలుస్తుంది కార్యక్రమం కొనసాగుతూ ఉంది
పాఠశాలల్లో వసతులు ఇవే
సర్కారు బడుల్లో కల్పించిన సౌకర్యాలు వసతులు ఉచిత పథకాలు గురించి వివరిస్తున్నారు పాఠశాలల్లో ఉదయం రాగి జావా మధ్యాహ్నం భోజనం విద్యార్థుల కు అందిస్తున్నారు విద్యాబోధన తీరితేనులు ఉత్తీర్ణత శాతం క్రీడలు స్మార్ట్ తరగతులు బాలికల కు స్వీయ రక్షణ కై చర్యలు తీసుకుంటున్నారు విద్యార్థులకు పుస్తకాలు బూట్లు ఏకరూప దిశలు ఉచితంగా అందిస్తున్నారు వీటితోపాటు ప్రభుత్వం తల్లికి వందనం పథకం ద్వారా నగదు అందిస్తుంది..



# త్వరలోనే సూర్యలంక బీచ్. కు కొత్త అందాలు ...

### -జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

రేపల,
పర్యాటకులను ఆకర్షించేలా సూర్యలంక తీరంలో త్వరలోనే అడ్వెంచర్ స్పోర్ట్స్ ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా అధికారులతో కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు తీరంలో పారా మోటరింగ్ జెట్టీలు ఎలక్ట్రిక్ జీపులు ఆకర్షణీయమైన ఫోటో స్పాట్లను ఏర్పాటు చేయాలన్నారు వాచ్ టవర్లు ప్రథమ చికిత్స కేంద్రాలను అందుబాటులోకి తెచ్చి గోవా తరహాలో సూర్యలంకను అభివృద్ధి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు



# బైక్ దొంగతనం కేసులో నిందితునికి 9 నెలల జైలు శిక్ష

రేపల్లె ం
బైక్ దొంగతనం కేసులో నిందితుడికి కోర్టు 9 నెలల సాధారణ జైలు శిక్ష విధించింది. వివరాల ప్రకారం, బాపట్ల జిల్లా రేపల్లె పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెంబర్ 183/2025 కేసులో ఈ తీర్పు వెలువడింది.కొల్లూరు మండలం సుగ్గలంక గ్రామానికి చెందిన శీలం మేఘనాద్ ఏ శివ (19) అనే యువకుడు ఈ కేసులో నిందితుడిగా ఉన్నాడు. ఫిర్యాదుదారుడు బొర్రా కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, 2025 ఆగస్టు 14న రేపల్లె రింగ్ రోడ్ సెంటర్ వద్ద పార్క్ చేసినఌా 07 జూ 4493 నంబర్ పల్సర్ బైక్ దొంగతనం జరిగినట్లు పోలీసులకు సమాచారం అందింది.ఈ ఫిర్యాదు ఆధారంగా అప్పటి ఎస్ఐ ఎస్. రాజశేఖర్ కేసును నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితుడిని అరెస్ట్ చేసి, అనంతరం చార్జ్‌షీట్ దాఖలు చేశారు.
బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో సీఐ బి. అశోక్ కుమార్ సాక్ష్యాలను బలంగా సమర్పించడంతో పాటు, సాక్షులను సమయానికి కోర్టులో హాజరు పరచారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కూరగంటి జ్యోతి ప్రాసిక్యూషన్ నిర్వహించారు.కేసు విచారణ అనంతరం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి పి. రాజశేఖర్ నిందితుడిపై నేరం నిరూపితమైందని తేల్చి, 9 నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు



## మలేరియా నిర్మూలనకు సమిష్టి చర్యలు అవసరం, -బి.ఎం.హెచ్.ఓ డాక్టర్ లలితాదేవి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 25:- ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నార్సింగి గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మలేరియా నిర్మూలన దిశగా ముందడుగు, ఇప్పుడే చర్యలు అవసరం" అనే సందేశాన్ని ప్రాధాన్యతగా తీసుకున్నారు. ఈ




సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. లలితా దేవి మాట్లాడుతూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం, దోమల పెరుగుదలను నియంత్రించడం, దోమజాలాలు (మస్కిటో నెట్స్) వినియోగించడం వంటి చర్యలు తప్పనిసరి అని తెలిపారు. జ్వరం, వణుకు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు.అలాగే, మలేరియా నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమం సందర్భంగా క్షయవ్యాధి బాధితులకు పోషకాహారం అందించేందుకు ప్రత్యేకంగా టీబీ న్యూట్రిషన్ కిట్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ సిహెచ్ రాకేష్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ పూనం, జిల్లా ప్రోగ్రామ్ అధికారి అక్రమ్, సబ్ యూనిట్ అధికారి టి నారాయణ, జగన్ తదితరులు, వైద్య సిబ్బంది నార్సింగి ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

## ఆసుపత్రుల్లో మందుల కొరతపై ప్రభుత్వ దృష్టి సారించాలి.బి శ్రీను నాయక్.



రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రులను మందుల కొరత తీవ్రంగా ఎక్కువగా ఉంది. ఆస్పత్రులల్లో సరఫరా నిలిచిపోయింది. నిబంధనల ప్రకారం ఆస్పత్రుల్లో 550 రకాల మందులు ఉండాలి. ప్రస్తుతం సుమారు 200 రకాల మాత్రమే అందుబాటులో ఉన్నాయని సమాచారం. ఓపీ, ఐపీ సేవలుపొందుతున్న రోగులకు మందులు అందించలేకపోతున్నారు. వైద్యులు రాసిన మందుల కోసం పేద రోగులు ప్రైవేటు మెడికల్ షాపులను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నప్పటికీ ఆ విధంగా చేయడం లేదని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ అన్నారు. శనివారం సిపిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి నుంచే మందుల నిర్లక్ష్యం వల్ల సమస్య మరింత జఠిలమైందన్నారు. గతేడాది ఆర్థికశాఖ నుంచిరావలసిన రూ.200 కోట్ల అదనపు నిధులు తెప్పించుకోవడంలో అధికారులు విఫలమయ్యారు. మందుల కొరత లేకుండా మార్చి నెలాఖరు వరకు నెట్టుకొచ్చిన అధికారులు ప్రస్తుతం చేతులెత్తేశారని పేర్కొన్నారు. ఈ ఏడాది ఆస్పత్రులకు విడుదల చేయాల్సిన మందుల బడ్జెట్లో ప్రభుత్వం ఏకంగా 65 శాతం కోత విధించింది.ప్రతి ఏటా రూ.50 నుండి రూ.55 కోట్ల వరకు నిధులు విడుదల చేయాల్సి ఉండగా... ఈసారి కేవలం రూ.32 కోట్లు మాత్రమే కేటాయించారు. దీంతో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురి అయ్యే అవకాశం ఉందనీ శ్రీను నాయక్ అన్నారు

## విద్యార్థుల కోసం వేసవి శిబిరాలు ప్రారంభం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 25:-





"ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా శనివారం విద్యార్థుల కోసం వేసవి శిబిరాలను ప్రారంభించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లు అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.వేసవి సెలవుల సమయంలో విద్యార్థులకు ఉపయోగకరమైన, ఆసక్తికరమైన నైపుణ్యాలను పెంపొందించే కార్యకలాపాలను అందించడం ఈ శిబిరాల ప్రధాన లక్ష్యం. తరగతి గదులకే పరిమితం కాకుండా విద్యార్థులను సృజనాత్మకంగా, చురుకుగా తీర్చిదిద్దే విధంగా శిబిరాలను రూపకల్పన చేశారు.ఈ శిబిరాల్లో క్రీడలు, ఆటలు, కళలు, చేతి పనులు, సంగీతం డిజిటల్ అక్షరాస్యతకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇవి విద్యార్థుల శారీరక దృఢత్వం, సృజనాత్మకత, ఆచరణాత్మక నైపుణ్యాలు మరియు ప్రాథమిక కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో సహాయపడుతున్నాయి. అలాగే డిజిటల్ అభ్యాసంపై అవగాహన పెంచడానికీ ఉపయోగపడుతున్నాయి.విద్యార్థుల చురుకైన భాగస్వామ్యంతో పాటు సరైన మార్గదర్శకత్వం అందించేలా రంగారెడ్డి జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల ఉప సంచాలకులు, ఎంజేపీ రెసిడెన్షియల్ పాఠశాలల ప్రాంతీయ సమన్వయాధికారులు, జిల్లా సమన్వయాధికారులు, ఉపాధ్యాయులు, హాస్టల్ సంక్షేమ అధికారులు సిబ్బంది పర్యవేక్షణలో ఈ శిబిరాలు కొనసాగుతున్నాయి.

ఆరవ రోజు కార్యక్రమంగా నిర్వహించిన ఈ వేసవి శిబిరాలు విద్యార్థులకు కొత్త నైపుణ్యాలు నేర్చుకునే అవకాశం కల్పించడంతో పాటు, వేసవి సెలవులను సార్థకంగా గడిపే వేదికగా నిలుస్తున్నాయి.

## పేదింటి పెళ్లిళ్లకు ప్రభుత్వం భరోసా, ఇబ్రహీంపట్నంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 25:-



ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక అండగా ప్రభుత్వం అందిస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 159 మంది లబ్ధిదారులకు మొత్తం 1 కోటి 59 లక్షల 18 వేల 444 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్ల సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురుకాకుండా ఈ పథకాలు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, కుటుంబాలపై భారం తగ్గించే దిశగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన అన్నారు. ఈ పథకాల ద్వారా ఇప్పటికే అనేక కుటుంబాలు లాభపడుతున్నాయని, భవిష్యత్తులో మరింత మందికి ఈ సదుపాయం చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, పేదల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తూ వారి జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడమే తమ ధ్యేయమని మల్ రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంకల కరుణాకర్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కులసర్వే రిపోర్టు ఆహ్వానించదగినది

**సమాజ్వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ ఎస్.సింహాద్రి యాదవ్**

హైదరాబాద్,ఏప్రిల్ 25: తెలంగాణ ప్రభుత్వం ప్రచురించిన కుల సర్వే రిపోర్టును సమాజ్ వాది పార్టీ ఆహ్వానిస్తోందని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎస్.సింహాద్రి యాదవ్ తెలిపారు. కుల సర్వే రిపోర్టు ఒక దిక్సూచిగా తోడ్పడుతుందని అన్నారు. పలు పార్టీలు, సంస్థలు వ్యతిరేకించినప్పటికీ ప్రభుత్వం చేపట్టిన కుల సర్వే రిపోర్టు ఆహ్వానించదగినదని ఆయన పేర్కొన్నారు. శనివారం బర్కత్ పుర లో పార్టీ నేతలు మహ్మద్ మజీరుల్లా బేగ్, మహ్మద్ రిజ్వాన్ హుస్సేన్, మహ్మద్ వజీద్ సిద్దికిలతో కలిసి ఆయన మాట్లాడుతూ... కులగణన, కుల సర్వే దేశ స్థాయిలో కాకున్నా, రాష్ట్ర స్థాయిలో సాధ్యమైనందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. సరైన వాస్తవ ప్రాతిపదికపై విశ్లేషణ జరిపినప్పుడు సామాజిక, ఆర్థిక అసమానతలను తగ్గించడంలో ఈ కుల సర్వే రిపోర్టు తోడ్పడుతుందన్నారు. ఎన్నో కులాలలు విద్యకు, అభివృద్ధికి నేటికీ నోచుకోలేని స్థితి, కులం సామాజిక వెనుకబాటుకు గురి చేస్తున్నప్పుడు అన్ని రాజకీయ వర్గాలు మానవీయ కోణం నుండి ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. అసమానతలను తగ్గిస్తూ, అభివృద్ధి వైపు నడిపిస్తూ, సామాజిక మార్పుకు తోడ్పడడమే రాజ్యాంగ, ప్రజాస్వామిక లక్ష్యమని అన్నారు. తెలంగాణ కుల సర్వే రిపోర్టు మండల స్థాయి డేటాతో ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జనాభా లెక్కలు 2027: స్వీయ నమోదు ప్రక్రియకు శ్రీకారం, ఏప్రిల్ 26 నుంచి ప్రారంభం

**మున్సిపల్ కమిషనర్, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ**

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 25:- ఇబ్రహీంపట్నం, ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జనాభా లెక్కలు2027 ప్రక్రియలో భాగంగా, ప్రజలు తమ కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే స్వీయ గణన విధానం ప్రారంభం కానుంది. ఈ ప్రక్రియ ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు కొనసాగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.ప్రజలు అధికారిక వెబ్‌సైట్ ద్వారా సులభంగా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. నమోదు సమయంలో కుటుంబ పెద్ద వివరాలు, మొబైల్ నంబర్‌కు వచ్చే ఒకసారి వినియోగించే సంకేత సంఖ్య (ఓటీపీ) ద్వారా ధృవీకరణ, ప్రాంతానికి సంబంధించిన సమాచారం మరియు గృహ వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది.వివరాలు సమర్పించిన తర్వాత 11 అంకెల స్వీయ గణన గుర్తింపు సంఖ్య (ఎస్‌ఈ ఐడి) లభిస్తుంది. మే 11 తర్వాత గణనాధికారి ఇంటికి వచ్చినప్పుడు ఈ గుర్తింపు సంఖ్యను చూపించాల్సి ఉంటుంది.ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకుని స్వయంగా తమ వివరాలు నమోదు చేసుకోవడం ద్వారా సమయాన్ని ఆదా చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## మే 1వ తేదీ నుండి 11 వరకు పాలిటెక్నిక్ ఉచిత శిక్షణ తరగతులు-ప్రిన్సిపల్ నాగరాజ్.

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి దానప్పగారి చంద్రశేఖర్ మహేశ్వరం : పాలిటెక్నిక్ ఎగ్జామ్స్ మే 13న ఉండడంతో, మహేశ్వరం మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కాలేజీలో మే 1 నుండి 11వ తేదీ వరకు ఎగ్జామ్స్ సంబంధించిన ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ పి నాగరాజు, తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శిక్షణ తరగతులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉంటాయి, అలాగే పాలీసెట్ 2026 హాల్ టికెట్ పొందిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, పాలిటెక్నిక్ అడ్మిషన్ల గురించి హెచ్ సి ఎల్ హెల్ప్ లైన్ సెంటర్ కూడా ఈ సంవత్సరం నుండి ఇక్కడ నిర్వహించబడుతుంది, వివరాలకు సంప్రదించవలసిన నెంబర్స్,8465039668,9490120175, సంప్రదించవచ్చు.



Sri P.NAGARAJU M.E. PRINCIPAL

## తుమ్మలూరులో మగ్గం వర్క్ ఉచిత శిక్షణ కేంద్రం శ్రీలత చేత ప్రారంభం

( హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి కృష్ణ చారి మహేశ్వరం ఏప్రిల్ 25:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరము మండల కేంద్రంలోని తుమ్మలూరు గ్రామంలో మగ్గం వర్క్ శిక్షణా కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమం యూనియన్ బ్యాంక్,జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్,స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతోంది.ఈరోజు జరిగిన ప్రారంభోత్సవానికి డి.ఆర్.డి.ఓ శ్రీలత ముఖ్య అతిథిగా హాజరై,స్థానిక సర్పంచ్ తుమ్మటి అండాలుతో కలిసి మగ్గం వర్క్ శిక్షణా సెంటర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు అప్రాన్‌లు,నోట్‌బుక్స్,పెన్ క్యాప్స్ పంపిణీ చేశారు.ప్రతి బ్యాచ్‌లో 35 మంది పాల్గొంటారు.శిక్షణ సమయం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది.అభ్యర్థులకు భోజనం మరియు స్నాక్స్ సదుపాయం కల్పించబడుతుంది.శిక్షణ పూర్తయ్యాక సర్టిఫికెట్ కూడా అందజేయబడుతుంది.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ శ్రీలత, సర్పంచ్ తుమ్మటి అండాలు,ఉప సర్పంచ్ సంగారెడ్డి,ఏపీడి జోజప్ప,ఆర్ఎస్ఈటిఐ డైరెక్టర్ సురేంద్ర బాబు,ఏపీఎం సంతోష్ కుమార్,సిసి సరోజ మరియు వివోఏ లు పాల్గొన్నారు.మొత్తం 30 రోజులపాటు ఉచితంగా ఈ శిక్షణ అందించబడుతుంది. 18 సంవత్సరాలు పూర్తి చేసి,కనీసం పదవ తరగతి విద్యార్హత కలిగిన వారు ఈ శిక్షణలో పాల్గొనవచ్చు.శిక్షణ అనంతరం స్వయం ఉపాధి ప్రారంభించాలనుకునే వారికి సంఘాల ద్వారా ఆర్థిక సహాయం కూడా అందించబడుతుంది.దీని ద్వారా వారికి సుస్థిరమైన జీవనోపాధి పొందే అవకాశం కలుగుతుంది.



## సాక్షులను బెదిరింపులు, ప్రలోభాలు ఫలించలేదు అనంతబాబుకు రిమాండ్ తప్పలేదు...

### -ధైర్యంగా నిలిచిన నలుగురు సాక్షులకు అభినందనలు

### -డాక్టర్ పిట్టా వరప్రసాద్

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి కాకినాడ ఏప్రిల్ 25 :-

డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో సాక్షులను బెదిరించడం, డబ్బులతో ప్రలోభపెట్టడం వంటి అభియోగాలపై అనంతబాబుపై రెండో కేసు నమోదు కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కేసులో విచారణ అనంతరం కాకినాడ మొబైల్ కోర్ట్ 14 రోజుల రిమాండ్ విధించింది.తదనంతరం పోలీసులు అనంతబాబును కస్టడీలోకి తీసుకుని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు.ఈ పరిణామంపై రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పిట్టా వరప్రసాద్ స్పందించారు. న్యాయ ప్రక్రియను దారి మళ్లించేందుకు సాక్షులను బెదిరించడం, ప్రలోభపెట్టడం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన అన్నారు. చట్టం ముందు ఎవరైనా సమానమేనని, న్యాయాన్ని అడ్డుకునే ప్రయత్నాలు ఎంత శక్తివంతులైనా విఫలమవుతాయని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా, బెదిరింపులు, ఒత్తిళ్లు, ప్రలోభాలు ఉన్నప్పటికీ నిజం వైపు ధైర్యంగా నిలిచిన సాక్షులు అరవ దుర్గాప్రసాద్, అరవ మణికంఠ, సబలం పవన్ కుమార్, ముమ్మిడి వెంకటేష్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సత్యానికి అండగా నిలబడటం అంటే ఇదేనని, సమాజానికి వీరు ఆదర్శమని కొనియాడారు."న్యాయం గెలవాలంటే సాక్షులు ధైర్యంగా ఉండాలి. ఈ నలుగురు యువకులు చూపిన ధైర్యం వల్లే కేసు ముందుకు కదులుతోంది. వీరికి సమాజం రుణపడి ఉంది" అని డాక్టర్ పిట్టా వరప్రసాద్ పేర్కొన్నారు.న్యాయ ప్రక్రియను అడ్డుకునే ఎవరికైనా చట్టం కఠినంగా వ్యవహరించాల్సిందేనని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు

## టీ - సేవ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్, ఏప్రిల్ 25: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలున్న టీ-సేవ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు టీ సేవ సెంటర్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పాన్ కార్డు, ఆధార్ కార్డు, కరెక్షన్, విమాన, బస్సు, ట్రైన్ టికెట్ల బుకింగ్స్, బ్యాంక్ మనీ ట్రాన్స్ ఫర్ వంటి 100కు పైగా ప్రభుత్వ పరీక్షలకు వెయ్యికి పైగా ఉపాధి అవకాశాలున్న స్కిల్ డెవలప్ మెంట్ కోర్సుల్లో అన్ లైన్ శిక్షణ సేవలను అందించడం ద్వారా ఉపాధి పొందవచ్చు నని ఆయన పేర్కొన్నారు. అసక్తిగల



అభ్యర్థులు మే 5లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. క్రొత్త పాన్ కార్డులు అప్లై, కరెక్షన్ చేయవచ్చు, బస్సు, ట్రైన్, విమాన టికెట్స్ బుకింగ్స్, బ్యాంకు మనీ ట్రాన్స్ ఫర్లు, ఆధార్ ఆధారిత పేమెంట్ సిస్టం, మైక్రో ఏటీఎం సేవలు, కాష్ డిపోసిట్స్, హెల్త్, బైక్, కార్ ఇన్సూరెన్స్, బిల్లుల చెల్లింపులు, 1000 కి పైగా కేంద్రప్రభుత్వ సంస్థ ఆమోదిత స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణా తరగతుల కు నమోదు కేంద్రం , 500 కి పైగా కేంద్రప్రభుత్వ సంస్థ ఆమోదిత స్కిల్ టెస్ట్ సర్టిఫికేషన్ కొరకు నమోదు కేంద్రం, 100 కి పైగా ప్రభుత్వ పరీక్షలకు మాక్ టెస్ట్ లకు నమోదు కేంద్రం, టీ - సేవ ప్రతి సంవత్సరం టీ - సేవ ఆన్‌లైన్ స్కిల్ కేంద్రాల ద్వారా 15 లక్షలకు పైగా విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు 1000కి పైగా ఉపాధి అవకాశాలు గల స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణ నిర్వహించనుంది. ఆన్ లైన్ సేవలు వినియోగదారులకు

అందించడంతో పాటు ఆన్ లైన్ లో వివిధ సేవలను అందించడం ద్వారా అభ్యర్థులు స్వయం ఉపాధి పొందే వీలుంది. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు వెబ్ సైట్: www.tsevaonline.com

ఫోన్: 8179955744 సంప్రదించాలని కోరారు.

## సింగరేణి కార్మికులకు క్వార్టర్ల కేటాయింపు

హైదరాబాద్ ఎస్టేట్ మంచిర్యాల



మంచిర్యాల జిల్లా మందమర్రి: స్థానిక సి.ఈ.ఆర్ క్లబ్ ఆవరణలో మందమర్రి ఏరియాకు చెందిన ఎన్.సి.డబ్ల్యూ.ఏ ఉద్యోగులకు సీనియారిటీ ప్రాతిపదికన క్వార్టర్ల కేటాయింపు కౌన్సెలింగ్‌ను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం వివరాలను అధికారులు వెల్లడిస్తూ, మొత్తం 93 క్వార్టర్లు అందుబాటులో ఉండగా, వాటి కోసం 158 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. నిబంధనల ప్రకారం సీనియారిటీ ప్రాతిపదికన పారదర్శకమైన పద్ధతిలో కౌన్సెలింగ్ నిర్వహించి, 19 మంది అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ కౌన్సెలింగ్ ప్రక్రియలో డి.జి.ఎం (ఐ ఈ డీ) కిరణ్ కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్, మరియు మేనేజ్మెంట్ ట్రైనీ (సివిల్) ఆర్. వీణ పాల్గొని క్వార్టర్ల కేటాయింపు ప్రక్రియను పర్యవేక్షించారు.

# జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం:

### -ఎన్.యు.జె. (ఐ) జాతీయ కార్యవర్గం ఎన్.. యు.. జె. (ఐ ) జాతీయ కార్యవర్గం సమావేశాల పిలుపు

### -హైదరాబాద్ వేదికగా రెండ్రోజుల సదస్సు విజయవంతం.. 'తెలంగాణ రైజింగ్'పై జాతీయ ప్రతినిధులకు వివరణ

హైదరాబాద్, ఈ స్టేట్ న్యూస్ ప్రతిదీ ఏప్రిల్ 25 : దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సవాళ్లు, వారి సంక్షేమమే ధ్యేయంగా నేషనల్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐ) జాతీయ కార్యవర్గ సమావేశాలు హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. సంస్థ జాతీయ అధ్యక్షులు శ్రీ సురేష్ శర్మ అధ్యక్షతన జరిగిన ఈ రెండ్రోజుల సదస్సులో జర్నలిస్టుల భద్రత, హక్కుల సాధనపై కీలక తీర్మానాలు చేశారు.

తొలిరోజు: శ్రామిక జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి

సమావేశాల మొదటి రోజు కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర కార్మిక సంక్షేమ, గనుల శాఖ మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ గమనాన్ని నిర్దేశించే జర్నలిస్టులను కూడా కార్మిక సంక్షేమ పరిధిలోకి తీసుకువచ్చి, వారి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఆరోగ్య బీమా వంటి సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు.

రెండవ రోజు: ప్రజాస్వామ్య రక్షణలో జర్నలిస్టుల పాత్ర– ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల ఐలయ్య

రెండవ రోజు సమావేశాలకు తెలంగాణ ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై శ్రీకారం చుట్టారు. పాలకులకు, ప్రజలకు మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల పాత్రను ఆయన కొనియాడారు.




జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జాతీయ స్థాయిలో పోరాడాల్సిన అవసరం ఉందని, అందుకు తమ ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుందని స్పష్టం చేశారు.

తెలంగాణ రైజింగ్: అభివృద్ధి పథంలో నవ రాష్ట్రం

ఈ సమావేశాలలో ప్రధాన ఆకర్షణగా "తెలంగాణ రైజింగ్" అంశం నిలిచింది. ఈ సెషన్‌లో హాజరైన ప్రభుత్వ ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన జాతీయ స్థాయి జర్నలిస్టులకు తెలంగాణ అభివృద్ధి నమూనాను సమగ్రంగా వివరించారు.

కీలక తీర్మానాలు

సమాస్థ జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ మాట్లాడుతూ.. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు 'జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్'ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వేతన బోర్డుల ఏర్పాటు, డిజిటల్ మీడియా జర్నలిస్టులకు గుర్తింపు వంటి అంశాలపై తీర్మానాలు




ఆమోదించారు.

హైదరాబాద్ ఆతిథ్యం, తెలంగాణ అభివృద్ధిని చూసి జాతీయ ప్రతినిధులు అబ్బురపడ్డారు. ఈ సమావేశం జర్నలిస్టుల ఐక్యతకు కొత్త శక్తిని ఇచ్చిందని సురేష్ శర్మ అన్నారు. ఈ రెండు రోజుల సదస్సు తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని నేతృత్వంలో జరుగగా సంస్థ ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి దేశంలోని వివిధ రాష్ట్రా పార్టీనిధులు హాజరయ్యారు. కాగా ఈ కార్యక్రమాలలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు శ్రీమతి హనూమాండ్ల ఝాన్సీ, వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ ఆయూబ్, డెమాక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ వివేక్, సామాజిక వేత్త శ్రీ కరాటే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశాల్లో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# తుమ్మలూరులోని పెండింగ్ రోడ్డు పనులపై అధికారుల పర్యటన

### సర్పంచ్ కృషితో ముందుకు కదిలిన రోడ్డు సమస్య

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి దానప్ప గారి చంద్రశేఖర్

మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామంలో సుమారు 4 సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న రోడ్డు వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామ సర్పంచ్ తుమ్మటి అండాలు కృష్ణ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

గత కొంతకాలంగా ఆర్ &బి అధికారులు, మిషన్ భగీరథ అధికారులు మరియు రోడ్డు కాంట్రాక్టర్‌తో సమన్వయం చేస్తూ, పలుమార్లు ప్రతినిధులతో కలిసి అధికారులను కలసి రిప్రెసెంటేషన్లు ఇవ్వడం జరిగింది.ఈ కృషికి స్పందించిన అధికారుల బృందం ఈరోజు తుమ్మలూరు గ్రామాన్ని సందర్శించి, పెండింగ్ పనులపై స్థల పరిశీలన నిర్వహించారు.

రోడ్డుకు మధ్యలో ఉన్న కల్వర్ట్ నిర్మాణాన్ని ముందుగా పూర్తి చేసి, అనంతరం మిగిలిన రోడ్డు పనులను పూర్తి చేస్తామని ఆర్ &బి అధికారులు స్పష్టం చేశారు.

సర్పంచ్ తుమ్మటి అండాలు కృష్ణ యాదవ్, ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామ ప్రజలు ఎన్నో రోజులుగా ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యని పరిష్కారం చేయడం కోసం ఈరోజు అధికారుల బృందంతో కలిసి పర్యటించటం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ అండాలు కృష్ణ యాదవ్,, ఆర్ &బి అధికారులు, మిషన్ భగీరథ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు,

# సింగరేణి నిధులు వాడడం కాదు బకాయలపై శ్రద్ధ చూపండి. - సీఐటీయూ

హైదరాబాద్ ఎస్టేట్ మంచిర్యాల

మంచిర్యాల జిల్లా సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిల కోసం చలో హైదరాబాద్ విద్యుత్ సౌదా కార్యక్రమంలో భాగంగా కేకే ఓసీపీ లో మోటపలుకుల. రమేష్, మరియు శాంతి కానీ దానిపై ఉపాధ్యక్షులు లింగాల. సత్యనారాయణ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా హాజరైన డిప్యూటీ జనరల్ సెక్రటరీ రాజేందర్ మరియు బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట స్వామి మాట్లాడుతూ ప్రభుత్వాలు సింగరేణి సంస్థ నుండి ఎక్కువ మొత్తంలో సిఎస్ఆర్, మరియు లాభాల నుండి డివిడెంట్ లు తీసుకోవడం కోసం ఎక్కువ లాభాలు చూపడంలో చూపే శ్రద్ధ సంస్థకు రావాల్సిన బకాయిల పట్ల చూపడం లేదని విమర్శించారు నేడు సంస్థ జీతాలు చెల్లించలేని స్థితిలో బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న కూడా ప్రజాప్రతినిధులు మాత్రం పట్టించుకోవడంలేదని, లాభాల ప్రకటన సమయంలో మాత్రం మా ప్రభుత్వం వలనే అంటూ గొప్పలు చెప్పే నాయకులు బకాయిల వసూలుపై ఎందుకు స్పందించరని అన్నారు నాణ్యమైన పనిముట్లు గాని, క్వార్టర్ లేని కార్మికులకు న్యాయంగా రావాల్సిన ఇంటికిరాయి మరియు ఆరోగ్యం కొరకు చూపే వైద్య సదుపాయాలు, సంక్షేమం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు సంస్థ చేయలేకపోతున్నదని అన్నారు. ఒకవైపు కార్మికుల ఎక్కువ ఉన్నారని చెబుతూ కొత్త




గనులకు అనుమతులు ఇవ్వకుండా ఉన్న పాత గనులను మూసివేస్తూ, తక్కువ ధరకు బొగ్గు అమ్మాలంటు ప్రభుత్వాలు చెప్పడం సరైనది కాదని డివిడెంట్లు తీసుకుంటున్న ప్రభుత్వాలు తమ వంతు బాధ్యతగా సంస్థకు ఎన్ని నిధులు విడుదల చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ బకాయిల చెల్లింపు కోసం విద్యుత్ సౌదా వద్ద నిరసన తెలపడం కాకుండా త్వరలో సంస్థను వాడుకుంటున్న ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు సైతం నిరసన తగిలిస్తామని అన్నారు. రాజకీయ జోక్యాన్ని పెంచుకుంటూ పోయి ప్రతి పనిలో అడ్డ తగులుతున్నారని సంస్థ కార్యకలాపాలు సైతం స్వతంత్రంగా చేరిన స్థితిలోకి నెట్టుతో సంస్థగా తయారు చేస్తున్నారని క్వార్టర్లు సింగరేణి స్థలాలు, సింగరేణి నిధులు, అవసరమైన చోట కాంట్రాక్టు సిబ్బందినీ ప్రభుత్వ తరపు ఇతర పనులకు వాడుకుంటూ నిధులు లేక సతమతమవుతుంటే మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. మరోవైపు ఏప్రిల్ లో సమ్మె చేస్తామన్న ఏఐటీయూసీ నాయకులు మరో నెల జరిపారని కార్మిక సమస్యలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న కార్మికుల పెండింగ్ సమస్యలపై అన్ని కార్మిక సంఘాలను ఆహ్వానించి పెద్దన్న పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు నామాని.సురేష్, ఏరియా ఆర్గనైజర్ బి.కుమార్ స్వామి,శరన్, శాంతి ఖని గనిపై పిట్ సెక్రటరీ రాగుల.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జడల.ప్రవీణ్, నాగరాజు మరియు గని కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీలకు డిజిటల్ బలోపేతం, ఇబ్రహీంపట్నంలో 150కు పైగా 4+ ఫోన్ల పంపిణీ

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 25:-



ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అంగన్వాడి సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు కీలక ముందడుగు పడింది. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు ఆధునిక సాంకేతిక సౌకర్యాలు కల్పిస్తూ సుమారు 150కు పైగా 4+ మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో తల్లి-శిశు సంక్షేమ సేవలను వేగవంతం చేయడం, పారదర్శకతను పెంచడం లక్ష్యంగా ఈ చర్య చేపట్టినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, అంగన్వాడి వ్యవస్థలో డిజిటల్ సేవలు ప్రవేశపెట్టడం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందే సేవలు మరింత సమర్థంగా అమలు అవుతాయని చెప్పారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, బాలింతల వివరాలను యాప్ ద్వారా నమోదు చేసుకోవడం సులభతరం అవుతుందని, అలాగే 3 నుండి 7 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలను గుర్తించి వారికి అవసరమైన పోషకాహారం, బాలామృతం వంటి సేవలను సమయానికి అందించవచ్చని వివరించారు.అలాగే ఆరోగ్య లక్ష్మి పథకం అమలులో ఈ మొబైల్ ఫోన్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అంగన్వాడి టీచర్లు యాప్ ద్వారా లబ్ధిదారుల వివరాలను నమోదు చేసి, వారికి అందుతున్న ఆహారం, సేవలపై పర్యవేక్షణను మెరుగుపరచవచ్చని చెప్పారు. దీని వల్ల తల్లి-శిశు ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.అంగన్వాడి సిబ్బంది గ్రామీణ స్థాయిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలను సాంకేతికంగా బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించగలమని మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అంగన్వాడి వ్యవస్థను డిజిటల్ దిశగా ముందుకు తీసుకెళ్లే మరో ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు

# జీహెచ్ఎంసీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు, ప్రత్యేక డ్రైవ్‌లతో ఫుట్‌పాత్‌ల శుద్ధి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 25:-

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో ఫుట్‌పాత్‌లు, రహదారి అంచులపై పెరిగిపోతున్న అక్రమ నిర్మాణాలపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. నగరంలోని ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలను కల్పించే లక్ష్యంతో శనివారం ప్రత్యేక డ్రైవ్‌లను నిర్వహించారు.

ఈ డ్రైవ్‌లు మొత్తం ఆరు జోన్లలో సమన్వయంతో కొనసాగుతుండగా, శంషాబాద్ జోన్ ఆదిభట్ల సర్కిల్ తుర్కయంజాల్ లోని రొక్కం సత్తిరెడ్డి గార్డెన్ నుండి మన్నెగూడ వరకు విస్తృతంగా ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పోలీసు బలగాలు, అవసరమైన యంత్రాంగం సమన్వయంతో పనిచేసి ఆక్రమణలను సమర్థవంతంగా తొలగించారు.

అనంతరం, అక్కడ పేరుకుపోయిన చెత్తను కూడా వెంటనే తొలగిస్తూ పరిసరాలను శుభ్రంగా మార్చుతున్నారు. ప్రజల ప్రయాణానికి ఇబ్బందులు కలగకుండా, నగర అందాన్ని కాపాడే దిశగా ఈ చర్యలు కీలకంగా మారాయి.



అధికారులు ముందస్తుగా వ్యాపారులు, స్థానిక ప్రజలకు అవగాహన కల్పించి, ఎలాంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచనలు జారీ చేశారు. ప్రజలు కూడా నియమాలు పాటిస్తూ, పాదచారుల హక్కులను గౌరవించాలని కోరుతున్నారు. జీహెచ్ఎంసీ చేపట్టిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లతో నగరంలో రహదారి క్రమబద్ధీకరణకు మంచి ఫలితాలు వస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఇబ్రహీంపట్నంలో ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్స్, ప్రమాదాల నివారణే లక్ష్యం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 25:-

ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల్లో ఇంజనీరింగ్ కళాశాలలు అధికంగా ఉండటంతో విద్యార్థుల రాకపోకలు గణనీయంగా పెరిగినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు. ముఖ్యంగా బస్సులతో పాటు ద్విచక్ర వాహనాల వినియోగం విస్తృతంగా పెరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా ప్రయాణించే వారి సంఖ్య కూడా పెరుగుతుండటంతో ప్రమాదాల ముప్పు ఎక్కువవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం, హెల్మెట్ ధరించకుండా ప్రయాణించడం, ఒకే బైక్‌పై ముగ్గురు ప్రయాణించడం (ట్రిబుల్ రైడింగ్), అధిక వేగంతో వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలు తరచుగా గుర్తిస్తున్నామని చెప్పారు. ఈ రకమైన నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా రోడ్డు ప్రమాదాలు పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.



ఈ సమస్యను నియంత్రించేందుకు ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహిస్తున్నామని ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి తెలిపారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే జరిమానాలు విధించడంతో పాటు అవగాహన కార్యక్రమాలు కూడా చేపడుతున్నామని వెల్లడించారు.విద్యార్థులు మరియు వాహనదారులు తమ భద్రత కోసం తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించడం, సరైన లైసెన్సు కలిగి ఉండడం వంటి మౌలిక నియమాలను నిర్లక్ష్యం చేయకూడదని ఆయన సూచించారు. రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి స్పష్టం చేశారు

# మహేశ్వరంలో హిందువుల ఐక్యత

### -హిందుత్వం భారత జీవనానికి ఆధారం

### -రిచత్రపతి శివాజీ యువసేన భాగ్యనగర్ అధ్యక్షులు ఆధ్యాత్మికవేత్త శ్రీమాన్ యోగేష్ ప్రభు స్వామీజీ.





హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి దానప్ప గారి చంద్రశేఖర్

హిందువులను ఐక్యతపరిచేందుకే హిందూ సమ్మేళనాలను నిర్వహించడం జరుగుతుందని చత్రపతి శివాజీ యువసేన భాగ్యనగర్ అధ్యక్షులు ఆధ్యాత్మికవేత్త సంస్కార వికాస్ భాగ్యనగర్ కోఆర్డినేటర్ శ్రీమాన్ యోగేష్ ప్రభు స్వామీజీ తెలిపారు. శనివారం శివగంగ దేవాలయం వద్ద జరిగిన హిందూ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ సంస్థ ఏర్పాటు 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందువుల ఐక్యతకు కృషి చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. నేటి కాలంలో అనేక సవాలను ఎదుర్కొనేందుకు హిందువుల ఐక్యత ఎంతైనా అవసరం ఉందని ఆయన తెలిపారు హిందూ సమాజం పట్ల గౌరవభావం ఏకాత్మత భావన స్వధర్మం పట్ల అంకితభావం సేవ గుణం వంటి వాటిని వికసింప చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం దేశంలోని భారతీయులను ఏకం చేసేందుకు కృషి చేస్తున్నందుకు గర్విస్తున్నానని ఆయన పేర్కొన్నారు. సంతన ధర్మంలో హిందువులు ముఖ్య భూమికను పోషించాలని ఆయన సూచించారు. హిందువులు రాజకీయాలకతీతంగా సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పునరుద్ఘాటించారు. హిందువులలో దేశభక్తి నిర్మాణం కావడానికి అనేక హిందూ సమ్మేళనాలను నిర్వహించాలని సూచించారు. హిందువులలో ఐక్యత లేకపోవడం వలన హిందువులపై రకరకాలుగా దాడులను చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. హిందువులు ఏకతాటిపైకి వచ్చి హిందువుల యొక్క ఖ్యాతిని చాటాలని ఆయన పిలుపునిచ్చారు.

# జనగణన2027 స్వీయ లెక్కింపు ప్రారంభం: - మే 10 వరకు నమోదు అవకాశం



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 25:-

భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేస్తున్న రిజిస్ట్రార్ జనరల్, జనగణన కమిషనర్ కార్యాలయం ఆధ్వర్యంలో జనగణన2027లో భాగంగా స్వీయ లెక్కింపు కార్యక్రమం ప్రారంభమైంది. ఈ విధానం ద్వారా పౌరులు తమ కుటుంబ, వ్యక్తిగత వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన ఆన్‌లైన్ వేదికలో స్వయంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. ఈ ప్రక్రియ ద్వారా గణనలో ఖచ్చితత్వం పెరగడంతో పాటు మానవ తప్పిదాలు తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.స్వీయ లెక్కింపు సౌకర్యం ఏప్రిల్ 26, 2026 నుండి మే 10, 2026 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ నేపథ్యంలో జిల్లాలో కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి సమగ్ర ప్రణాళిక రూపొందించారు. గ్రామాలు, వార్డులు, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక కార్యాచరణలు చేపట్టి ప్రజల్లో అవగాహన పెంచుతున్నారు.ప్రజలకు సౌలభ్యం కల్పించేందుకు గ్రామ సచివాలయాలు, వార్డు కార్యాలయాలు, మీ సేవా కేంద్రాలు ఇతర ప్రజా సేవా కేంద్రాల్లో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. డిజిటల్ పరిజ్ఞానం లేని వారికి సహాయం అందించేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించారు. అదనంగా సామాజిక మాధ్యమాలు, పత్రికలు, టెలివిజన్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.

జిల్లా పరిపాలన ప్రజలందరినీ ఈ స్వీయ లెక్కింపు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, తమ కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని కోరింది. సరైన సమాచారం నమోదు చేయడం ద్వారా ప్రభుత్వానికి ప్రజల అవసరాలు, అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడంలో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపింది.అలాగే జనగణన అధికారులు, జిల్లా, విభాగ, మండల స్థాయి అధికారులు మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేసి, ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించి గరిష్ట స్థాయిలో పాల్గొనేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పౌరుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్దేశిత కాలవ్యవధిలో తమ స్వీయ లెక్కింపు ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా పరిపాలన విజ్ఞప్తి చేసింది.

# ఓటర్ల జాబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్ సి. నారాయణ రెడ్డి





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 25:-

రంగారెడ్డి జిల్లా, ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా, వేగవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.

శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవోలు, అన్ని మండలాల తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన పోలింగ్ కేంద్రాల బూత్ స్థాయి అధికారులు 2002 ఓటర్ల జాబితా ఆధారంగా ఎన్నికల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. బీఎల్ఓలు ప్రతి ఇంటికి వెళ్లి 18 సంవత్సరాలు పూర్తైన వారి వివరాలను సేకరించాలని సూచించారు.

అలాగే, నిబంధనల ప్రకారం మ్యాపింగ్ ప్రక్రియతో పాటు డూప్లికేట్ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను గుర్తించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పరిశీలించి ధ్రువీకరించి తొలగించడం లేదా సవరించడం చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచి, ఓటర్లను చైతన్యపరచాలని పేర్కొన్నారు.

జిల్లాలో ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అధికారులు పరస్పర సమన్వయంతో నిర్వహించి విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కే. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, సీపీఓ సౌమ్య, సంక్షేమ శాఖ అధికారులు రామేశ్వరి, దేవి, పద్మావతి, ఆర్డీవోలు, ఎమ్మార్వోలు, మున్సిపల్ కమిషనర్లు మరియు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# గురు నానక్ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ పరిశోధన సదస్సు ఘనంగా ముగింపు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 25:-

ఇబ్రహీంపట్నం: గురు నానక్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక అంతర్జాతీయ పరిశోధన సదస్సు2026 కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి. విద్యా ప్రతిభ, ఆవిష్కరణలు, పరిశ్రమవిద్యా రంగాల మధ్య సమన్వయానికి ఈ సదస్సు వేదికగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

ముగింపు కార్యక్రమాలు విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రదర్శనలు, ప్రత్యక్ష ప్రదర్శనలతో ప్రారంభమయ్యాయి. ప్రధాన నిపుణుల ఉపన్యాసాలలో నారాయణ రామసుబ్రహ్మణియన్ “ప్లాస్మా ఇంజినీరింగ్ వినియోగాలు” అంశంపై ప్రసంగించి పరిశ్రమల్లో ప్లాస్మా సాంకేతికత ప్రాముఖ్యతను వివరించారు. కె.వి. సుబ్రహ్మణ్యం “వాతావరణ మేధస్సు: వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు కృత్రిమ మేధస్సు వినియోగం”పై మాట్లాడి పర్యావరణ పరిరక్షణలో సాంకేతికత పాత్రను వివరించారు. నిర్మల్‌జీత్ సింగ్ కల్సి నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై సూచనలు చేశారు. ప్రతీక్ దేశ్‌ముఖ్ “పునర్వినియోగ ఆర్థిక వ్యవస్థ, సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ”పై ప్రసంగించి సుస్థిర అభివృద్ధి మార్గాలను వివరించారు. జి.ఎస్. ప్రసాద్ పరిశోధనాభివృద్ధి రంగంపై విలువైన సూచనలు చేశారు.

ఈ సందర్భంగా హరీష్ కుంద్రా, రోజ్ మేరీ రూపొందించిన “మై క్యాంపస్” అనువర్తనాన్ని ఉపకులపతి హెచ్.ఎస్. సైనీ అధికారికంగా ప్రారంభించారు. ఈ అనువర్తనం ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు విద్యా, పరిపాలనా సేవలను సులభంగా పొందగలరని తెలిపారు.

ప్రఖ్యాత విద్యావేత్త అరవింద్ పరిశోధక విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ పరిశోధనలో విమర్శనాత్మక ఆలోచన, క్రమశిక్షణ, ఆవిష్కరణ, సహకారం, నిరంతర అధ్యయనం అవసరాన్ని వివరించారు. ఆయన ప్రసంగం పరిశోధకులకు స్ఫూర్తినిచ్చింది.

ఈ సదస్సుకు విశేష స్పందన లభించగా మొత్తం 175 పరిశోధన పత్రాలు అందాయి. వాటిలో 55 పత్రాలు మౌఖిక ప్రదర్శనకు, 51 పత్రాలు పోస్టర్ ప్రదర్శనకు ఎంపికయ్యాయి. కార్యక్రమంలో సి. కళైయరాసన్ స్వాగత ప్రసంగం చేశారు. అనంతరం ఉపకులపతి హెచ్.ఎస్. సైనీ సదస్సు విజయాన్ని సమీక్షిస్తూ సభను ఉద్దేశించి మాట్లాడారు. సాయికుమార్, అరవింద్ అతిథులుగా పాల్గొని పరిశోధకులకు ప్రేరణాత్మక సందేశాలు అందించారు. ఈ సందర్భంగా ఉత్తమ పరిశోధన పత్రాలు, పోస్టర్ ప్రదర్శనలకు బహుమతులు అందజేసి ప్రముఖ అతిథులను సత్కరించారు. కార్యక్రమం ముగింపులో పి. పార్థసారధి కృతజ్ఞతలు తెలిపారు.



# కవితక్క పార్టీ ఆవిర్భావ సభకు మహేశ్వరం నుంచి భారీగా తరలిన జనం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 25:-

మహేశ్వరం: తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న కవితక్క నూతన పార్టీ ఆవిర్భావ సభకు మహేశ్వరం నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శనివారం తరలివెళ్లినట్లు తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి తెలిపారు.మేడ్చల్ జిల్లా మునిరాబాద్‌లో జరుగుతున్న ఈ సభకు మహేశ్వరం శ్రేణులు ఉత్సాహంగా, పండుగ వాతావరణంలో బయలుదేరినట్లు ఆయన చెప్పారు. జెండా ఊపుతూ కార్యకర్తలను ఉత్సాహపరిచిన సందర్భంగా మాట్లాడిన పాండురంగా రెడ్డి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కవిత కు పేద ప్రజల నుంచి విశేషమైన ఆదరణ లభిస్తున్నదని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో కవిత రాష్ట్ర పగ్గాలు చేపట్టి ముఖ్యమంత్రి అవుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం ప్రజల ఆకాంక్షల మేరకే ఈ నూతన పార్టీ ఏర్పాటవుతోందని తెలిపారు.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి నిధుల దుర్వినియోగంలో నిమగ్నమైందని విమర్శించారు. అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ప్రజల ఆశలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు.

నూతన పార్టీ ఆవిర్భావం అనంతరం ప్రజా వ్యతిరేక విధానాలను బహిర్గతం చేస్తూ, ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన యవజన నాయకుడు కర్నాటి చంద్రకాంత్, నాయకులు రాయకంటి జగన్ శివరామకృష్ణ, ఇందిరమ్మతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు

